కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాన్వాయ్‌ని అడ్డుకున్న ఆప్ కార్యకర్తలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి కాన్వాయ్‌ని ఆప్ కార్యకర్తలు అడ్డుకున్నారు. సోమవారం పెట్రోల్, డీజెల్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆప్ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్‌లో సమావేశం ముగించుకుని బయటకు వెళ్ళిపోతున్న సమయంలో కిషన్ రెడ్డి కాన్వాయ్‌ను ఆప్ కార్యకర్తలు అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. దీంతో కలెక్టరేట్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ- ఆప్ కార్యకర్తల మధ్య తోపులాట జరగ్గా పోలీసులు లాఠీచార్జ్‌చేసి ఆందోళన కారులను అక్కడ నుంచి పంపించేశారు.

మళ్లీ విజృంభిస్తున్న లోన్ యాప్ సంస్థలు

- విద్యార్థులే టార్గెట్‌గా లోన్లు ఇచ్చి ఉచ్చులోకి లాగుతున్న స్లైస్ యాప్ ఫైనాన్స్ సంస్థ
- స్లైస్ వలలో చిక్కుకుని విలవిలలాడుతున్న విద్యార్థులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పోలీసుల నిఘా, నియంత్రణతో కొంత కాలంగా నిశ్శబ్దంగా ఉన్న లోన్ యాప్ సంస్థలు మళ్లీ విజృంభిస్తున్నాయి. అమాయకులను ఆసరా చేసుకుని అందినంత దండుకునేందుకు వేర్వేరు మార్గాలలో ప్రయత్నిస్తున్న సంస్థలు ఉచ్చులోపడిన వారి రక్తమాంసాలను తింటూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రుణ యాప్ సంస్థలు ఈ సారి ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని తమ దోపిడీకి తెరతీశాయి. చదువుకునే విద్యార్థులను టార్గెట్‌చేసి వారికి లోన్లు ఇచ్చి అధిక వడ్డీలు గుంజుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు క్రెడిట్ కార్డులంటూ హ్యాండ్ లోన్ పేర్లతో డబ్బులను పంపించి లోబరచుకుంటున్నాయి. ఇక్కడి నుంచే ఆ సంస్థలు తమ విశ్వ రూపాన్ని ప్రదర్శిస్తున్నాయి. రుణం తీసుకొని కట్టలేని విద్యార్థులకు బతికి ఉన్నప్పుడే నరకాన్ని చూపిస్తున్నాయి.

ఇచ్చిన రుణానికి నాలుగింతల డబ్బులు చెల్లించినప్పటికీ మరింత డబ్బు బాకీ ఉన్నారంటూ టార్చర్ పెడుతున్నాయి. విసిగిపోయిన విద్యార్థులు ఏదైతే అది అవుతుందన్న అభిప్రాయంతో ఉంటే వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసిన నిర్వాహకులు నీచాతినీచంగా మాట్లాడుతున్నారు. బెంగళూరుకు చెందిన స్లైస్ యాప్ సంస్థ ఇటువంటి ఆగడాలకు పాల్పడుతున్నట్లు సీసీఎస్ పోలీసులకు గడచిన వారం రోజులుగా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. స్లైస్ యాప్ ఆగడాలపై ఇప్పటికే పదుల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయని పోలీసులు చెబుతున్నారు.

వచ్చే మూడు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు వచ్చే మూడు నాలుడు రోజుల్లో తెలంగాణలో రావడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉపరితల ద్రోణి కర్ణాటక నుంచి తమిళనాడు, కేరళ మీదుగా నైరుతి బంగాళాఖాతం వరకు ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

పెండింగ్ బిల్లులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: చాడ వెంకట రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో పూర్తయిన పనులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, దీనిపై శ్వేతపత్రం విడుదలచేయాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శి చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు పనులను పూర్తి చేసిన తర్వాత బిల్లులు ఆగిపోయి, ఆందోళన చెందుతున్నారని చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.

VIMTA LABS LIMITED

CIN: L24110TG1990PLC011977
Registered Office: 142, IDA Phase II, Cherlapally, Hyderabad – 500051, India
Tele - +91 4027264141; Fax: +91 4027263657, E-Mail: shares@vimta.com, Website: www.vimta.com

కంపెనీ యొక్క 32వ వార్షిక సర్వసభ్య సమావేశము కొరకు ప్రకటన

మెస్సర్స్ విమ్టా లాబ్స్ లిమిటెడ్ యొక్క సభ్యుల యొక్క ముప్పై రెండవ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఎజిఎం" లేదా "సమావేశం") **శనివారం 25 జూన్ 2022న ఉ.గం.10.00 లకు** 2022 క్యాలెండర్ సంవత్సరం కొరకు వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) లేదా ఇతర ఆడియో విజువల్ విధానాలు (ఓఎవిఎం) ద్వారా ఎజిఎం నిర్వహించుటకు అనుమతించబడిన, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఎ) చే జారీ చేయబడిన సర్క్యులర్ నెం.లు 14/2020 తేది : 08 ఏప్రిల్ 2020, సర్క్యులర్ నెం.17/2020 తేది :13 ఏప్రిల్ 2020, సర్క్యులర్ నెం.22/2020 తేది :15 జూన్ 2020, సర్క్యులర్ నెం.33/2020 తేది : 28 సెప్టెంబర్ 2020, సర్క్యులర్ నెం.39/2020 తేది : 31 డిసెంబర్ 2020, సర్క్యులర్ నెం.10/2021 తేది : 23 జూన్ 2021, సర్క్యులర్ నెం.20/2021 తేది : 08 డిసెంబర్ 2021, సర్క్యులర్ నెం.03/2022 తేది : 05 మే, 2022, సర్క్యులర్లతో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సబంధనలు మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) ద్వారా ఏర్పాటు చేయబడిన వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) ద్వారా నిర్వహించబడునని ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది.

31 మార్చి, 2022తో ముగిసిన సంవత్సరం కొరకు ఆడిట్ చేయబడిన స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక నివేదికలు, ఆప్తి ఆడిటర్లు మరియు డైరెక్టర్ల నివేదిక, కార్పొరేట్ గవర్నెన్స్ నివేదిక మొదలగునవి కలిగియున్న ఇతర విషయాలతోపాటు ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు కంపెనీ యొక్క వార్షిక నివేదికతో కలిపి సమావేశం వద్ద నిర్వర్తించబడు సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారము తెలిపిన సమావేశం యొక్క నోటీసు **శుక్రవారం, 27 మే, 2022**న వ్యాపార వేళలు ముగియు వద్ద సభ్యుల / డిపాజిటరీల రిజిస్టరులో కనుపించు పేర్లుగల సభ్యులందరికీ పంపబడినది. సదరు నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ / డిపాజిటరీ పార్టిసిపెంట్ (ల) తో వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకున్న సభ్యులకు కూడా ఇ-మెయిల్ ద్వారా పంపబడినది. ఇంకా వారి ఇ-మెయిల్ ఐడిలను నమోదు చేసుకొనని వాటాదారులు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో సంప్రదించవలసినది మరియు వారితో వారి ఇ-మెయిల్ ఐడిలను నమోదు చేసుకొనవలెను మరియు రిటర్సు ఇ-మెయిల్ ద్వారా నోటీసు మరియు వార్షిక నివేదికను పంపించుటకు అభ్యర్థనను shares@vimta.com నకు కూడా వ్రాయవచ్చును మరియు దానిపై కంపెనీ ప్రతిస్పందిస్తుంది. వాటాదారులు తదుపరి వివరాల కొరకు **శనివారం, 14 మే, 2022**న ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రప్రభ వార్తాపత్రికలలో కంపెనీచే ప్రకటించబడిన ప్రకటనను చూడవచ్చును.

నోటీసు మరియు వార్షిక నివేదికను మా వెబ్‌సైట్ https://vimta.com/downloads/Annual_Report-2021-2022.Website.pdf నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఎజిఎం వద్ద నిర్వర్తించబడు వ్యాపారము యొక్క ఐటంలకు సంబంధించిన ఏదేని డాక్యుమెంట్ యొక్క పరిశీలన కొరకు వాటాదారులు shares@vimta.com నకు ఇ-మెయిల్ వ్రాయవచ్చును. మరియు కంపెనీ తగు విధముగా ప్రతిస్పందిస్తుంది.

పైన తెలిపిన సర్క్యులర్ల ప్రకారం రిమోట్ ఇ-ఓటింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)తో పాటు అదే విధంగా సమావేశం సమయంలో ఇ-ఓటింగ్ ఏర్పాటునకు అధీకృత ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) యొక్క సేవలను కంపెనీ నియమించినది.

సవరించబడిన విధముగా కంపెనీల (యాజమాన్య & పరిపాలన) రూల్స్ 2014 యొక్క రూల్ 20తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 యొక్క నిబంధనలకు అనుగుణంగా **శనివారం 25 జూన్, 2022న ఉ.గం.10.00 లకు** నిర్వహించబడు 32వ ఎజిఎం యొక్క నోటీసులో తెలిపిన విధంగా ఐటంలపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా ఓటు చేయుటకు వారి హక్కును వినియోగించుటకు సదుపాయమును తన సభ్యులకు ఏర్పాటు చేయుటకు కంపెనీ సంతసిస్తున్నది. సభ్యులు వారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం (రిమోట్ ఇ-ఓటింగ్) ఉపయోగించుట ద్వారా వారి ఓట్లను వేయవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ **బుధవారం 22 జూన్, 2022న ఉ.గం.09.00 లకు** ప్రారంభమవుతుంది మరియు **శుక్రవారం 24 జూన్, 2022న సా.గం.05.00 లకు** ముగుస్తుంది. పైన తెలిపిన సదరు సమయము మరియు తేదీ తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు **శుక్రవారం 24 జూన్, 2022న సా.గం.05.00ల** తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టరు మరియు వాటా బదిలీ పుస్తకాలు ఎజిఎం నకు హాజరగు నిమిత్తం **ఆదివారం 19 జూన్, 2022 నుండి శనివారం 25 జూన్ 2022 (రెండు రోజులు కలిపి)** వరకు మూసి ఉంచబడతాయి.

సమావేశము యొక్క నోటీసు పంపించిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడుగా ఉన్న మరియు కటాఫ్ తేదీ **శనివారం 18 జూన్, 2022** నాటికి వాటాలు కలిగియున్న ఏ వ్యక్తి అయినా helpdesk.evoting@cdslindia.com నకు వారి అభ్యర్థన ఇ-మెయిల్ చేయుట ద్వారా ఇతర విషయాలతోపాటు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుట కొరకు వివరణాత్మక ప్రక్రియ సమావేశము యొక్క నోటీసులో ఇవ్వబడినది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌పై కూడా లభిస్తుంది. ఒకవేళ సభ్యుడు ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇదివరకే నమోదు చేసుకున్న ఎడల రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుట కొరకు అతని ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను అతను ఉపయోగించుకొనవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేసిన సభ్యులు సమావేశమునకు హాజరు కావచ్చును. కానీ తిరిగి వారి ఓటు వేయుటకు అనుమతించబడరు.

సమావేశం సమయంలో ఇ-ఓటింగ్ కొరకు సదుపాయము అందుబాటులో ఉంటుంది. మరియు సమావేశమునకు హాజరయిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు(ల)ను వేయని వారు సమావేశం సమయంలో వారి ఓటు హక్కును వినియోగించ వీలుకలదు.

ఎజిఎం నకు హాజరగుటకు & ఇ-ఓటింగ్ సిస్టం నుండి ఇ-ఓటింగ్‌నకు సంబంధించిన ఏవేని విచారణలు లేదా సమస్యలు మీరు కలిగియున్న ఎడల హెల్ప్‌సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద అందుబాటులోగల ఇ-ఓటింగ్ మాన్యువల్ మరియు తరచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు) ను మీరు చూడవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ ద్వారా వ్రాయవచ్చును లేదా 022-23058738 మరియు 022-23058542/43 వద్ద సంప్రదించవచ్చును.

ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా ఓటింగ్ కొరకు సదుపాయముతో సంబంధించిన సమస్యలన్నింటినీ శ్రీ రాకేష్ దాల్వీ, మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం.జోషి మార్గ్, లోయర్ పరేల్ (ఈస్ట్), ముంబాయి-400013 నకు తెలియజేయవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ పంపవచ్చును లేదా 022-23058542 /43 పై కాల్ చేయవచ్చును.

By Order of the Board
For Vimta Labs Limited
Sujani Vasireddi
Company Secretary

Date: 30.05.2022
Place: Hyderabad

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
విద్యుత్ సౌధ: హైదరాబాద్- 82

వెబ్‌సైట్: https://www.tstransco.in సిఐఎన్ నెం.: యు40102టిఎస్2014ఎస్‌జిసి094248

తుది ఉత్తర్వులు

శ్రీ ఎ. శ్రీనివాసులు అర్హిసన్ గ్రేడ్-III, ఐ.డి.నెం. 50003749 వారిని క్లాజులు 34(8) & 34(50) ఆప్ స్టాండింగ్ ఆర్డర్స్, సర్వీస్ రూల్స్ & రెగ్యులేషన్స్ పర్ అర్హిసన్స్ ప్రకారం అతన్ని "విధుల నుండి అనధీకృత గైర్హాజరు" కొరకు దుష్ప్రవర్తనగా ఏర్పాటవుతున్నందున సర్వీసెస్ నుండి తొలగిస్తూ తేది: 25-04-2022న తుది ఉత్తర్వులు జారీ చేయబడినవి.

సం/- పి. శ్రీనివాస రావు
జెఎండి (ఫైనాన్స్, కమర్షియల్ & హెచ్ఆర్డి)

ఆర్‌సి.: 11/22

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయము, రంగారెడ్డి జిల్లా

టెండరు నోటీసు తేది: 27-05-2022

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయము, రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ మండలాలలో ఉన్న (39) ప్రభుత్వ బోయ్స్ & గ్రీర్ల్స్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహములకు 2022-23 విద్యాసంవత్సరానికి ఈ క్రింది సరుకులు సరఫరా చేయుటకు సీల్డ్ టెండరు దరఖాస్తులు కోరబడుచున్నవి. 1. కిరాణా మరియు జనరల్, 2. కోడి గుడ్లు స్కిన్‌లెస్ చికెన్, 3. కూరగాయలు, 4) పండ్లు, 5) పాలు. ఆసక్తి గల టెండరుదారులు టెండరు లో పాల్గొనుటకు గాను టెండరు షెడ్యూల్ ఖరీదు రూ. 2000/-ల డి.డి."DIST BC WELFARE OFFICER RR DIST" గారి పైన డిడి ద్వారా చెల్లించి టెండర్ ఫారములు పొందగలరు. ఇట్టి టెండర్ ఫారములు తేదీ: 30-05-2022 నుండి 06-06-2022 మ.3.00గం.ల వరకు కార్యాలయం వేళల్లో పొందగలరు టెండర్ సమర్పించుటకు చివరి తేదీ: 06-06-2022 సా.4.00గం.లు. సీల్డ్ టెండరులు జిల్లా ఆదనపు కలెక్టర్ మరియు ఛైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ రంగారెడ్డి గారి చాంబర్‌లో తేదీ: 07-06-2022 ఉ.11.00గం.లకు తెరువబడును. టెండర్‌లో పాల్గొను వారు తేదీ 07-06-2022 రోజున కొనుగోలు కమిటీ సమావేశంలో పన్నువేయ యొక్క సాంపిల్ తో హాజరు కాగలరు. ఏ క్రమ పన్నువేయ ధరలు రవాణా చార్జీలు, ప్యాకింగ్ చార్జీలు మరియు జీవనేతర ఇతర పన్నులు అన్ని కలిపి ధరలను నమోదు చేయగలరని కోరడమైనది.ఇట్టి టెండరు సమర్పించుటకు టెండర్ ఫారములో గల పూర్తి నియమనిబంధనలు వర్తించునని తెలుపడమైనది. ఇట్టి టెండరులో ఏదైనా కారణంచేతైనా వాయిదా వేయుటకు (లేదా) పూర్తిగా రద్దు పరచుటకు దిగువ సంతకం దారులకు పూర్తి అధికారం కలదని తెలుపడమైనది.

సం/- అదనపు జిల్లా కలెక్టర్/ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, రంగారెడ్డి జిల్లా

Ro No.2421-PP/CL/Advt/1/2022-23, Dt. 30.05.2022

Divi's Laboratories Limited

CIN: L24110TG1990PLC011854
Regd. Office: 1-72/23(P)/Divis/303, Divi Towers, Cyber Hills, Gachibowli, Hyderabad 500032, Ph:+91-40-66966300, Fax: +91-40-66966460,
E-mail: mail@divislabs.com, Website: www.divislabs.com

వాటాదారులకు ప్రకటన

కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలను ది ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)నకు బదలాయింపు

సభ్యులకు ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా సమయానుగుణంగా సవరించిన విధంగా ది ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్, 2016 ("ది రూల్స్") తో చదవబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 124 (6) నిబంధనలకు అనుగుణంగా కంపెనీ వరుసగా ఏడు సంవత్సరాలపాటు డివిడెండ్ చెల్లించకుండా ఉన్న లేదా క్లయిం చెయ్యని ఈక్విటీ వాటాలను ఐఇపిఎఫ్ అథారిటీకి బదలాయించవలసి ఉంటుంది. ఐఇపిఎఫ్ ఖాతాకు బదలాయించవలసి ఉన్న వాటాలు మరియు అట్టి వాటాదారుల యొక్క పూర్తి వివరాలను కంపెనీ వారి వెబ్‌సైట్ www.divislabs.com వద్ద అప్‌లోడ్ చేయడం జరిగింది.

సదరు రూల్స్ ప్రకారం, కంపెనీ వారు ఐఇపిఎఫ్ ఖాతాకు బదలాయించవలసి ఉన్న వాటాల యొక్క సంబంధిత వాటాదారులకు కంపెనీ వద్ద నమోదైన వారి చిరునామాకు వ్యక్తిగతంగా సమాచారాన్ని పంపడం జరిగింది.

ఒకవేళ కంపెనీ **31 ఆగస్టు, 2022** లోగా సంబంధిత వాటాదారులనుండి ఎలాంటి సమాచారం స్వీకరించకుంటే, కంపెనీవారు, రూల్స్‌లో పొందుపరచిన ఆవశ్యకతలను పాటించుటకు, రూల్స్‌లో పేర్కొనబడిన పద్ధతి ప్రకారం తదుపరి ఎలాంటి నోటీసు లేకుండా గడువు తేదీలోగా ఐఇపిఎఫ్ ఖాతాకు వాటాలను బదిలీ చెయ్యడం జరుగుతుంది.

సంబంధిత వాటాదారులకు తెలియజేయునది ఏమనగా అట్టి బదలాయింపు తరువాత, రూల్స్‌లో పేర్కొనబడిన పద్ధతి పాటించిన తరువాత ఐఇపిఎఫ్ అథారిటీ నుండి సదరు వాటాలతోపాటు డివిడెండ్ (లు) ను వారు క్లయిం చెయ్యవచ్చు.

తదుపరి సమాచారం కొరకు, సంబంధిత సభ్యులకు దిగువ వారిని సంప్రదించగలరు శ్రీ పి.నాగేశ్వరరావు, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వద్ద మేనేజర్, కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటాబదిలీ ఏజెంట్, యూనిట్: దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్, సెలీనియం టవర్ బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500 032. ఫోన్: +91-40 67161526/టోల్ ఫ్రీ నెం.1800-4258-998, ఇ మెయిల్ : einward.ris@kfintech.com

సభ్యులు నమోదిత కార్యాలయం వద్ద కంపెనీ సెక్రటరీకి వ్రాయవచ్చు లేదా cs@divislabs.com కు ఇమెయిల్ పంపవచ్చు.

For Divi's Laboratories Limited
Sd/-
M. Satish Choudhury
Company Secretary & Nodal Officer

Hyderabad
May 30, 2022

మంత్రి మల్లారెడ్డిపై దాడి ఘటనలో 14 మందిపై కేసులు

- తెరాస నేతల ఫిర్యాదుతో కాంగ్రెస్ నేతలు సింగిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసిన ఘట్‌కేసర్ పోలీసులు
- రేవంత్‌రెడ్డి చంపేందుకు దాడి జరిపించారని మంత్రి మల్లారెడ్డి ఆరోపణ
- దాడిని ఖండించిన మంత్రి తలసాని

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో ఆదివారం రాత్రి జరిగిన రెడ్ల సింహగర్జన సభలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి వాహన శ్రేణిపై నీళ్ల బాటిళ్లు, కుర్చీలు విసిరిన దాడి ఘటనలో 14 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రి మల్లారెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని స్థానిక తెరాస నేతలు సోమవారం ఉదయం ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం రాత్రి రెడ్ల ఐకాస ఆధ్వర్యంలో నిర్వహించిన సింహగర్జన కార్యక్రమంలో తీవ్ర గందరగోళం జరిగిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి హాజరై ప్రసంగిస్తున్న సమయంలో వేదికకు ముందు వరుసలో కూర్చున్న కొందరు మంత్రి ప్రసంగాన్ని అడ్డుకుని ఆయనకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయినా తన ప్రసంగాన్ని కొనసాగించిన మల్లారెడ్డి తమ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో మరోసారి తెరాస అధికారంలోకి వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌పై ప్రశంసలు కురిపిస్తూ మల్లారెడ్డి ఉపన్యాసం సాగింది. మంత్రి పదే పదే కేసీఆర్, తెరాస గురించి ప్రస్తావిస్తుండడంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన సభికులు కొందరు తాము కూర్చున్న కుర్చీలను పైకి లేపి మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెరాస ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న దళిత బంధు పథకం తరహాలోనే రెడ్ల బంధు కూడా ఇవ్వాలని ఆహ్వానితులు డిమాండ్ చేశారు. రూ.5వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. అంతటితో ఆగకుండా మంత్రిపై చెప్పులు, రాళ్లు విసిరి గందరగోళం సృష్టించారు. ఈ ఊహించని పరిణామంతో మంత్రి మల్లారెడ్డి తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేశారు. పరిస్థితి చేదాటిపోతుందన్న విషయాన్ని గమనించి వేదిక దిగి వెనుదిరిగారు. తన వాహన శ్రేణిలో కూర్చుని వెళుతున్న సమయంలో కొందరు తన వాహనాన్ని అనుసరిస్తూ పరుగులు తీశారు. మరికొందరు నీటి సీసాలు, కుర్చీలు, రాళ్లు రువ్వారు. పోలీసులు వలయంగా ఏర్పడి మంత్రి కాన్వాయ్‌కి రక్షణగా నిలిచారు. అతి కష్టం మీద మంత్రి మల్లారెడ్డిని నిరసనకారుల నుంచి తప్పించిన పోలీసులు సభ ప్రాంగణ నుంచి సురక్షితంగా ఇంటికి చేర్చారు.

ఇది టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ కుట్ర : మల్లారెడ్డి

ముందస్తు ప్రణాళికలో భాగంగానే టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తనపై తన అనుచరులతో దాడి చేయించారని మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు. సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెడ్ల ముసుగులో కొందరు సంఘ విద్రోహ శక్తులు సింహగర్జన సభకు హాజరై తనపై దాడికి దిగారని చెప్పారు. రేవంత్ అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై కక్షగట్టి దాడులు చేస్తున్నారని, తనను హతమార్చేందుకు ఆయన ప్రణాళిక సిద్ధం చేశారని ఆరోపించారు. అమెరికాలో ఉన్న రేవంత్ తన అనుచరులను ఉసిగొల్పి దాడి చేయించారని చెప్పారు. రేవంత్ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్నందుకే అక్కసుతో ఆయన ఈ దాడికి పురిగొల్పారని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలకు భయపడే ప్రసక్తే లేదన్నారు.

ఎవరినీ వదలం : మంత్రి తలసాని

కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి వాహనంపై జరిగిన దాడిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఈ తరహా దాడులు సరికావని చెప్పారు. సింహగర్జన సభకు అనుమతులు ఇప్పించి సహకరించిన మంత్రి మల్లారెడ్డిపైన దాడి చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. వేదికపై మంత్రి అన్ని విషయాలు చెప్పారని ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. రెడ్డి కార్పొరేషన్ గురించే సభలో మాట్లాడాలని మల్లారెడ్డిపై ఒత్తిడి చేయడం సబబు కాదని అన్నారు. బాధ్యతగల మంత్రిగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసే బాధ్యత మల్లారెడ్డిదని ఎనిమిదేళ్లుగా తెరాస ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సింహగర్జన సభలో వివరించడం తప్పెలా అవుతుందని నిలదీశారు.

మంత్రి మల్లారెడ్డిపైన జరిగిన దాడి.. ప్రభుత్వంపైన జరిగిన దాడిగానే భావిస్తున్నాం

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మంత్రి మల్లారెడ్డిపై జరిగిన దాడిని.. ఒక వ్యక్తిపైన జరిగిన దాడిగా చూడటం లేదని.. ప్రభుత్వంపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, పీసీసీ అధికార ప్రతినిధులు బోరెడ్డి ఆయోధ్యరెడ్డి, రియాజ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక రెడ్డి కార్పోషన్ ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో టీఆర్ఎస్ ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. రెడ్డి గర్జన సభలో మంత్రి మల్లారెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై మాట్లాడకుండా.. టీఆర్ఎస్ వ్యక్తిగా మాట్లాడారని, అందుకే రెడ్డి సామాజిక వర్గం ప్రజలు నిరసన వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మిగతా ఏ సామాజిక వర్గం వారు సభలు పెట్టుకున్నా.. టీఆర్ఎస్ నేతలకు రెడ్డి గర్జన సభలో పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. అన్ని కులాలకు టీఆర్ఎస్ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. అమెరికాలో ఉన్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మంత్రి మల్లారెడ్డిపై దాడి ఎలా చేయిస్తారని ఆయన నిలదీశారు.

GAYATRI PROJECTS LIMITED

CIN: L99999TG1989PLC057289
Regd. Office: B1, TSR Towers, 6-3-1090, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082

**31 మార్చి, 2022తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల యొక్క